క్లుప్తంగా

నేడు కొమ్మూరి జన్మదిన వేడుకలు

జనగామ: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని జిల్లా కార్యాలయంలో నేడు (మంగళవారం) కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందని సోమవారం నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల లోపు పార్టీ శ్రేణులు కార్యాలయానికి రావాలని చెప్పారు.

గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి


రాజు (ఫైల్)

లింగాలఘణపురం/చిల్పూరు: చిల్పూరు మండలం కొండాపూర్‌లో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న మండలంలోని క్లొం గ్రామానికి చెందిన కొల్లూరి రాజు (28) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. క్లొం గ్రామానికి చెందిన రాజు తండ్రి మల్లయ్య జనగామలో ఆటో నడుపుతూ ఏడాదిగా అక్కడే ఉంటున్నారు. మృతుడు రాజు నూతన సంవత్సరం రోజున తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసిన కొద్దిసేపటికే చాతిలో నొప్పిగా ఉందని తల్లికి తెలుపగా వెంటనే జనగామలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లాలని తెలుపగా అక్కడికి వెళ్లగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండే కొడుకు మృతి చెందడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

దేశ సమగ్రతను కాపాడేందుకు పోరాటం



తొర్రూరు రూరల్: భారతదేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకే సీపీఎం పోరాటాలు చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో సీపీఎం మండలస్థాయి సమావేశాన్ని పార్టీ గ్రామ కార్యదర్శి మార్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ వ్యవస్థలను సర్వనాశనం చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకుడు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, నాయకులు సోమిరెడ్డి, దుర్గయ్య, సాయిమల్లు, బొర స్వామి, గజ్జి రామ్మూర్తి, శంకర్ పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో సహస్ర విష్ణు పారాయణం



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలోని దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహిళలు సోమవారం విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ స్వామి ప్రత్యేక పూజలు జరిపించారు. ధనుర్మాసం ముగిసే వరకు ఆలయంలో సహస్రనామ పారాయణం కొనసాగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

నివాళి

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో సీనియర్ నాయకుడు కోల జనార్దన్ పటేల్ మృతిచెందారు. ఈమేరకు మృతుడి చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో తోపుచర్ల కిషన్‌రావు, జింకల లక్ష్మణ్‌రావు, కోల రాజేందర్, కోల సురేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మడికొండ: పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని పద్మశాలి భవనంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వంగ రమేష్, నామని కుమారస్వామి, కామిని మల్లేష్, పొట్లబత్తిని లక్ష్మణ్, కన్నె మల్లేశం, తాటిపాముల సత్యనారాయణ, పోతరాజు ప్రకాష్, సారంగపాణి, వెంకటేశ్వర్లు, రామ్మోహన్‌రావు, సదానందం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

- విందులు, వినోదాలు,
- ఆలయాల్లో పూజలు,
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు


నర్మెట: న్యూ ఇయర్ ప్రత్యేక ప్రార్థనల్లో క్రిస్టియన్ కుటుంబాలు


జనగామ: సీఐకి కేక్ తినిపిస్తున్న ఎస్‌ఐలు

నర్మెట: నూతన సంవత్సర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుండే యువత కేరింతల నడుమ వేడుకలు ప్రారంభం కాగా చర్చిలలో క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్‌లు కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నర్మెట–జనగామ రహదారిలో గుంటూర్‌పల్లి స్టేజీవద్దగల విశాలమైన ప్రార్థనా స్థలంలో క్రిస్టియన్ కుటుంబాలు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాయి.

పోలీసుల ఆధ్వర్యంలో..

జనగామ: జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూంలో సీఐ ఎలబోయిన శ్రీనివావాస్, ఎస్సైలు సృజన్, అరుణ్, తిరుపతి, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కాగా, పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర ఆలయంలో న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని భక్తులు శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు.

చర్చిల్లో..

బచ్చన్నపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బచ్చన్నపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చీల్లో ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కార్యక్రమంలో పాస్టర్ సోలోమాన్ బ్రదర్, సంఘ పెద్దలు గంధమల్ల ఇస్తారి, అల్వాల జీవరత్నం, ఇర్మయా, మర్క్, కరుణాకర్, సోపఫ్, అల్వాల రమేష్, అన్వేష్, రాజశేఖర్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమానుబంధాలు ఉన్నన్ని రోజులు గుర్తింపు

చిల్పూరు: సాటి మనుషుల పట్ల ప్రేమానుబంధాలు కలిగి ఉన్నన్ని రోజులు గుర్తింపు పొందుతారని అంబేడ్కర్ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి, బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్ అన్నారు. చిన్నపెండ్యాలలోని సీయోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ సీమోను ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ నూతన సంవత్సరం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. రాజేందర్, హరిబాబు, ఇల్లందుల విజయ్, అరుణశోభ, తిమోతీ, వెంకటయ్య, ఏసుదాసు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు

పాలకుర్తి టౌన్: పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల కేంద్రంతో పాటు మండలంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువతీ, యువకుల, స్నేహితులు కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెపుకున్నారు. మహిళలు ఇళ్ల ఎదుట రంగులతో రంగవల్లులు వేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బచ్చన్నపేట: కొడవటూరులోని సిద్దేశ్వరాలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం, శివునికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో వచ్చి అభిషేకం, సత్యనారాయణ వ్రతాలు, కుంకుమార్చన, వాహనాలకు పూజ చేయించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ అన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, క్రాంతి , భాను ప్రకాష్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


పాలకుర్తి టౌన్: ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న మహిళ


పాలకుర్తి టౌన్: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

బండలగట్టు ఆలయంలో..

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని బండలగుట్ట శివగంగేశ్వరి ఆలయం న్యూ ఇయర్ సందర్భంగా సోమవారం భక్తుల శివ నామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచే భక్తులు నడక మార్గంలో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ నిర్మాణ దాత, అర్చకుడు వేల్పుల లక్ష్మీగట్టయ్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సౌకర్యాలు కల్పించారు.


బచ్చన్నపేట: చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్


జనగామ: గుండ్లగడ్డ ఉమామహేశ్వరాలయంలో..


బచ్చన్నపేట: సిద్దేశ్వరాలయంలో బారులుదీరిన భక్తులు


చిల్పూరు: పూజలో పాల్గొన్న భక్తులు


చిల్పూరు: మాట్లాడుతున్న సుదర్శన్

ఆర్థికసాయం



పాలకుర్తి: మండలంలోని మంచుప్పులలో ఇటీవల మచ్చ శేఖర్ అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామంలోని యువకులు, పెద్దలు రూ. 25 వేలు సేకరించి బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. భాస్కర్, శ్రీకాంత్, సురేష్, సోమన్న, శ్రీకాంత్, యాదగిరి, యాకన్న, మహేష్, కార్తీక్, కుమార్, విశాల్, ఉమేష్, రాజు పాల్గొన్నారు.

కురుమ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామ కురుమ సంక్షేమ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేమిడి కనకరాజు, ఉపాధ్యక్షుడిగా మల్ల ఐలయ్య, కార్యదర్శి పోతం బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా అచ్చిన సిద్దిరాములు, కోశాధికారిగా గుండ సిద్దులుతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నాయకులు నక్క కనుకయ్య, జన్నె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల తరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ మారేపల్లి లలితదేవి భర్త, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

నేడు తీగలతండాకు ఎమ్మెల్యే కడియం రాక

మండలంలోని తీగలతండాలో నేడు (మంగళవారం) నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరవుతారని శ్యాంకుమార్ రెడ్డి తెలిపారు.

అభివృద్ధికి బాటలు వేసుకోవాలి


కేక్‌కట్ చేస్తున్న ఫాదర్ దిలీప్‌కుమార్

దేవరుప్పుల: గడిచిన ఏడాదిలో వైఫల్యాలను అధిగమిస్తూ అన్ని వర్గాల ప్రజలు ప్రణాళికాబద్ధంగా కొత్త సంవత్సరంలో అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఫాదర్ దిలీప్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి బాణసంచా కాల్చి న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. అలాగే మండల వ్యాప్తంగా పోలీసుల నిబంధనల మేరకు కూడలి ప్రాంతాల్లో కాకుండా ఆయా వీధుల్లోనే యువత నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఏడాదిలో మంచి చేకూరాలని ఆలయాలు, ప్రార్థన మందిరాల్లో పూజలు, ప్రార్థనలు చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ‘శౌర్య దివస్’

చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో చాడ ఏలియా అధ్యక్షతన శౌర్య దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతీ ఏటా జనవరి 1న మహారాష్ట్రలో నిర్వహించే శౌర్యదివస్‌ను ఇక నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం డిసెంబర్‌లోపు స్మారక చిహ్నం ఏర్పాటు చేసి 2025లో కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఇసురం శ్రీనివాస్, ఎడ్ల మహిపాల్, రాజశేఖర్, నవీన్, బాలస్వామి, రాజశేఖర్, రజనీకాంత్ , యాకస్వామి, మారపాక శ్రీను, కృష్ణ, అనిల్, ప్రశాంత్, గుర్రం శ్రీను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న జేఏసీ సభ్యులు

యశస్విని, ఝాన్సీరెడ్డిలను కలిసిన నాయకులు


బొకే ఇస్తున్న నాయకులు


ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ

పాలకుర్తి/దేవరుప్పుల: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలను పలు మండలాల నాయకులు, అధికారులు, జర్నలిస్టులు, పోలీసులు తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఐ విశ్వేశ్వర్, ఎస్సై శ్రీకాంత్, నాయకులు సజ్జన్‌నాయక్, మాసంపల్లి మహేందర్. రెడ్డి రాజుల రమేష్, దామెర అనిల్, ఉప్పుల అనిల్, భైరు భార్గవ్, మాచర్ల పుల్లయ్య, భాస్కర్, కుమార్‌తోపాటు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప మాలధారుల నగరసంకీర్తన

నెల్లికుదురు: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలతో పూలతో అలంకరించిన రథంపై నగర సంకీర్తన వాడవాడలా నిర్వహించారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు


నర్మెట: అయోధ్య అక్షింతలతో భక్తమండలి సభ్యులు

నర్మెట: అయోధ్య శ్రీరామ మందిరం తీర్థక్షేత్ర ట్రస్ట్ సూచనలతో శ్రీరామ భక్తమండలి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఆయాగ్రామాల్లో వాయిద్యాలతో ఇంటింటికి అక్షింతల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ్ బిజ్జా గోవర్ధన్ మాట్లాడుతూ శ్రీరాముడు మానవాళికి ఆదర్శ పురుషుడని ఆయన చూపిన మార్గము ఆచరణీయమని, రామరాజ్య స్థాపనకు అందరు కృషిచేయాలని అన్నారు. రామమందిర నిర్మాణం సీతారాముల విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని ఇంటింటికి అందిన అక్షింతలను పవిత్రంగా భావించి ప్రతీ ఇల్లు రామాలయం కావాలని తెలిపారు. ఈనెల 15 వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందని 22న విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ప్రతీ ఇంటి గుమ్మంలో 5 దీపాలను వెలిగించి పండగ జరపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బత్తుల నరేందర్, దేవులపల్లి భాగ్యలక్ష్మి, ఆమెడపు గీత, గుర్రాల గాలమ్మ, బిజ్జ సంధ్యారాణి, బిజ్జ సత్యనారాయణ, గుర్రాల మణెమ్మ, తాడూరి రమ, దన్నారపు రాజమ్మ, బండి భాగ్యలక్ష్మి, ముదిగొండ అంజమ్మ, కూరపాటి లక్ష్మి, ఆమెడపు లక్ష్మయ్య, ఎక్కలదేవి పాండురంగం, కొట్టె సంజీవరెడ్డి, కొన్నె వెంకట్రాములు, అనందాసు నాగరాజు , ఎనగందుల శ్రీను పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ

బచ్చన్నపేట: అయోధ్య అక్షింతలను మండలంలోని బండనాగారంలో భక్తిశ్రద్ధలతో ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జంగిలి ఆంజనేయులు, భక్తులు కొల్ల నర్సిరెడ్డి, ఇజ్జగిరి రాములు, కిష్టయ్య, నారాయణ, బాలమల్లు, ఎర్రోజు శ్రీనివాస్, సవాదు మల్లారెడ్డి, పల్లపు రామకృష్ణ , పెసరు ధర్మయ్య పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయానికి వచ్చిన అయోధ్య రామమందిర అక్షింతలను అయోధ్య క్షేత్ర తీర్థ ట్రస్ట్ రఘునాథపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛారణాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా విగ్రహ ప్రాణప్రతిష్ఠకు సంబంధించిన అక్షింతలు దేశంలోని అన్ని హిందూ కుటుంబాలకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఆ నేపథ్యంలో మండల కేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయానికి వచ్చిన అక్షింతలను వివిధ గ్రామాలకు వితరణ చేశారు. కార్యక్రమంలో మండల సమన్వయకులు పడకంటి రవీందర్, కృష్ణమాచార్య, నాగులనాని నాగేష్, బాలరాజు, కందుకూరి మనోహర్, దారం శ్యామ్, దారం అశోక్, దారం బుచ్చయ్య, బుస్సారి సిద్దులు, నర్సింహచారి, శ్రీనివాస్, కరుణాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరుకు శ్రీరామ పూజిత అక్షింతలు

దేవరుప్పుల: శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు సౌజన్యంతో ఊరూరా శ్రీరామ పూజిత అక్షింతలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి ఆలయంలో నేడు ఉదయం 9 గంటలకు అయోధ్య నుంచి తెప్పించిన అక్షింతలు ఆయా గ్రామాల బాధ్యులకు అప్పజెబితే వారి గ్రామాల్లోని శ్రీరామ భక్తుల గడగడపకు అందజేస్తారని పేర్కొన్నారు. చారిత్రాత్మక అయోధ్య మందిర పునఃప్రతిష్ఠాపన పూజలు జరిపిన అత్యంత నిష్ఠకలిగిన అక్షింతలను ఇంటింటా ఆశీర్వదించుకుంటే ఆ కుటుంబాలు సుఖసంతోషాలతో గడుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.


రఘునాథపల్లి: అయోధ్య అక్షింతలకు పూజ చేస్తున్న వేదపండితులు, భక్తులు


బచ్చన్నపేట: అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న పూజారి ఆంజనేయులు

వైభవంగా హోమం



జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేటలో రాధాకృష్ణ దేవాలయంలో భగవద్గీత మాలదారులు పూజారి పుణ్యమూర్తి నేతృత్వంలో యజ్ఞయాగం కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య హోమం చేపట్టారు. అనంతరం భక్తులు, గ్రామస్తులు మొక్కులు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. మాజీ ఎంపీటీసీ మల్లం శ్రీనివాస్, కుంభోజి శ్రీనివాస్, నర్సింగోజు స్వామి, మాలదారులు తాళ్లపల్లి నారాయణ, మల్లం కొమురెల్లి, మహేందర్, నరహరి, కోల సతీష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.